నమస్తే తెలంగాణ

మెదక్

I | హైదరాబాద్, శుక్రవారం 14 మార్చి 2025 | MEDAK



బిడ్డా.. మాట తూలకు..

సీఎం రేవంత్.. ఖబడ్దార్

''మీకు మీరు మాకు స్ట్రేచర్ ఉందని అనుకుంటే, ఆ స్ట్రేచర్ ఉందని విర్రవీగితే, స్ట్రేచర్ మీదకు పంపించిన్రు. ఇట్లే చేస్తే ఆ తరువాత మార్చురీకి పోతరు. అది కూడా గుర్తు పెట్టుకోవాలి''!.. అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అన్నివర్గాలు ఖండిస్తున్నాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తన నోటికి అడ్డూఅదుపూ లేకుండా మాట్లాడడంపై ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. రేవంత్ వ్యాఖ్యలపై ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వివిధ వర్గాల వారు ఖండించారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు తగవని, హుందాగా వ్యవహరించాలని రేవంత్‌కు పలువురు హితబోధ చేశారు. పదవికి వన్నెతెచ్చేలా పాలన సాగించాలని, ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై సీఎం చిల్లర వ్యాఖ్యలు చేయడం ఇకనైనా మానుకోవాలన్నారు. అధికారమదంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే కుదరదని హెచ్చరించారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 13



కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జిల్లావాసులు

హోదా మరిచి వ్యాఖ్యలు చేయవద్దని హితవు

సీఎం రేవంత్‌కు మతిభ్రమించింది...

అధికార మదమెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన సీఎం ఇష్టానుసారంగా మాట్లాడటం ముఖ్యమంత్రి పీఠానికే అవమానకరం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ఆయన వ్యవహరిస్తున్న తీరు బాగాలేదు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక మతిస్థిమితం కోల్పోయి సీఎం రేవంత్ ఇష్టం వచ్చినట్లు పిచ్చిమాటలు మాట్లాడుతున్నడు. తూలనాడే తత్వాన్ని మార్చుకోవాలి.

– ఎడబోయిన తిరుపతిరెడ్డి, రైతు, హుస్నాబాద్

తిట్టడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్

ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ తెచ్చిన ఘనత కేసీఆర్ సొంతం. తాను తెచ్చిన తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన గొప్ప పాలనాదక్షుడు కేసీఆర్. అలాంటి గొప్ప నేతపై కన్నుమిన్ను కానరాకుండా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోటికి ఎంత వస్తే అంత అన్నట్లుగా చిల్లర విమర్శలు చేయడం గర్హనీయం. సీఎం రేవంత్ తన స్థాయిని తెలుసుకొని మాట్లాడాలి. పాలన చేతకాక ప్రతిపక్షాలపై, ముఖ్యంగా కేసీఆర్, ఆయన కుటుంబంపై పదేపదే పరుష పదజాలంతో విమర్శలు చేయడం రేవంత్‌కు అలవాటుగా మారింది. సీఎం నోరు అదుపులో పెట్టుకోవాలి. తనకంటే పెద్దవాడైన కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లు తిడుతా అంటే ప్రజలు ఊరుకోరు. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది. ఏ ఒక్క హామీ సరిగ్గా అమలు కావడం లేదు. రేవంత్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ముందు ముఖ్యమంత్రి సమర్థ పాలన అందించి చూపించాలి. అంతేకాని మాటలతో కాలక్షేపం చేస్తానంటే ప్రజలు ఊరుకోరు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవడం మరిచి కేసీఆర్‌ను తిట్టడమే పనిగా రేవంత్ పెట్టుకోవడం దురదృష్టకరం.

– మాదాసు శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్, గజ్వేల్

పాలన చేతకాక చిల్లర విమర్శలు

గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

- రేవంత్‌రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదు
- సభ్యసమాజం తలదించుకునేలా సీఎం మాటలు
- గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 13: సీఎం పదవి ఉంటుందో ఉడుతుందో అనే అయోమయంలో రేవంత్‌రెడ్డి ప్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదని, ఆయనకు పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మాటలతో కాలం గడుపుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్‌కు కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కేసీఆర్‌ను తిట్టడం తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన రేవంత్‌కు లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు గుణపాఠం చెప్పినా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. హామీలు అమలు చేయడం చేతకాక చిల్లర వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అన్నివర్గాలను సీఎం రేవంత్ మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియకుండానే కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీల పేరుచెప్పి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కాక ప్రజలను మోసం చేసిందన్నారు. దేవాదుల కింద 50వేల ఎకరాల్లో వరి ఎండిపోతున్నదని, హల్దీ వాగులో నీళ్లు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయకసాగర్ పరిధిలోని కాలువల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి వంటేరు ప్రతాప్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రొటోకాల్ లేని నాయకులు అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొడుతున్నారని, అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, నవాజ్ మీరా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, రవీందర్, పంబాల శివకుమార్, శ్రీధర్, దేవేందర్, భూపాల్‌రెడ్డి, ఖాసీం, రఘుపతిరెడ్డి. దయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, మార్చి 13: ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించవద్దని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా అనుమతులు ఇస్తామని అప్పట్లో రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీని విస్మరించి ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ముక్కు పిండి వసూళ్లకు పాల్పడడమేంటని, చిత్తశుద్ధి ఉంటే ఉచితంగా అనుమతులిచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన చేసిన లేఔట్లను సవరించే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ద్వారా తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటును కల్పించిందన్నారు. ప్రజల సౌలభ్యం కోసం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునేందుకు వినియోగించుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై కఠినంగా వ్యవహరిస్తుండడంతో ప్లాట్ల యజమానులు ఇబ్బందులకు గురవుతున్నారని, తమ అవసరాల నిమిత్తం ప్లాట్లను విక్రయించుకునే వీలు లేకుండా ఎల్ఆర్ఎస్ నిబంధనలు ఆటంకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తరపున పోరాడేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, ప్రజలెవరూ ఎల్ఆర్ఎస్ చెల్లించవద్దని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచించారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ జాబితాలో ఎల్ఆర్ఎస్ ఒకటని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆహీర్ పరశురామ్, నాయకులు వెంకటేశం, సిద్దు, సురేశ్ తదితరులు ఉన్నారు.

నీళ్లురాకుండా అడ్డుకుంటున్నారు

మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో చెరువు వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

- కర్నాల్‌పల్లి రైతుల ఆందోళన

చేగుంట, మార్చి 13: సాగు నీరందించి పంటలు కాపాడాలని మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో రైతులు గురువారం చెరువు వద్ద ఆందోళన చేపట్టారు. మల్లన్నసాగర్ కాలువ ద్వారా చెరువుకు నీరు చేరకుండా గొడుగుపల్లి, గొల్లపల్లి గ్రామాల రైతులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి బోర్ల నుంచి నీరురాక పంటలు ఎండిపోతున్నాయని, ఏడెనిమిది వందల ఫీట్ల వరకు బోర్లు వేయించినా నీరురావడం లేదన్నారు. గ్రామంలో సుమారు 50మందికి పైగా రైతులు బోర్లు వేసి అప్పుల పాలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పేది లేక పొట్ట దశలో ఉన్న వరి పంటలను రక్షించుకునేందుకు సుమారు వెయ్యి రూపాయలు పెట్టి ట్యాంకర్ ద్వారా నీళ్లు అందిస్తున్నట్లు కర్నాల్‌పల్లి రైతులు తెలిపారు. ఇంత చేస్తున్నా పంటలు గట్టెక్కుతాయనే నమ్మకం లేదన్నారు. ఎండిపోయిన వరి పొలాలు పశువులకు, గొర్రెలకు మోతగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలువల ద్వారా వచ్చిన నీటితో చెరువు నిండిందని, ఈసారి ఆ పరిస్థితి లేదని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు నీళ్లందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆందోళనలో కర్నాల్‌పల్లి రైతులు కానుగంటి లచ్చయ్య, చింతాకుల శ్రీశైలం, వంటరి శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్యం, శేకులు, గుడ్డం మల్లయ్య, శ్రీనివాస్, రవి, కె.రమేశ్, రాజు,రాకేశ్, నవీన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, గ్యాదరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై కెనాల్ డీఈ శ్రీనివాస్‌రెడ్డిని నమస్తే తెలంగాణ ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ఆయన స్పందించలేదు.

రేవంత్ తీరుతో మార్చురీకి కాంగ్రెస్

సీఎం రేవంత్‌రెడ్డి ధోరణి వల్లే కాంగ్రెస్ పార్టీ మార్చురీకి వెళ్లే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంది. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి హుందాగా మాట్లాడితే బాగుటుంది. రెండుసార్లు సీఎంగా విధులు నిర్వహించిన కేసీఆర్‌పై పదేపదే రేవంత్‌రెడ్డి ఉపయోగిస్తున్న భాష సక్రమంగా లేదు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారు. విద్యారంగాన్ని అన్ని విధాలుగా ధ్వంసం చేస్తున్న రేవంత్‌రెడ్డికి విద్యార్థిలోకం బుద్ధి చెప్పడం ఖాయం. సీఎం పనితీరు సక్రమంగా లేక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆదరణ కోల్పోయింది.

–దాసరి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిద్దిపేట

సీఎం రేవంత్ వ్యాఖ్యలు జుగుప్సాకరం..

తెలంగాణ తొలి సీఎం, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం. రాజకీయాల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరు జుగుప్సాకరంగా ఉంది. ఆయన ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రస్టేషన్‌కు గురై ఇలా మాట్లాడుతున్నాడు. ఆయన మాట రాష్ట్రంలో చెల్లుబాటు కావడం లేదనే బాధతో స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు. ఓ ముఖ్యమంత్రి హోదాలో ఆయన మాట తీరు సమాజం హేవగించుకునేలా ఉంది. ఇప్పటికైనా తన మాట తీరును ఆయన మార్చుకోవాలి. లేదంటే ప్రజల చేతిలో పరాభావం తప్పదు. సీఎం హోదాను అగౌరవ పరిచేలా ఆయన వ్యవహారం ఉంది.

–రజినీకాంత్‌రెడ్డి, యువజన నాయకుడు, సిద్దిపేట

హోదా మరవద్దు..

ముఖ్యమంత్రి పదవి మామూలిది కాదు. ఆ పదవికి వన్నె తెచ్చేలా నేతలు వ్యవహరించాలి. సీఎం రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు. కేసీఆర్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలు బాగాలేవు. వెంటనే రేవంత్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. వ్యక్తిగత, కుటుంబ విషయాలకు సంబంధించి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని ఎవరూ సమర్థించరు.

– కడారి నాగరాజు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సాపూర్, మెదక్ జిల్లా

కీడు కోరడం మంచిది కాదు..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు అత్యంత జుగుప్సాకరం. రాజకీయాల్లో పార్టీ బలోపేతం కోసం అధికారం కోసం ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేయడం సహజం. ఏమాత్రం మానవత్వం లేకుండా ఒక వ్యక్తి చావును ప్రస్తావించడం, మరణాన్ని కోరుకోవడం అత్యంత హేయం. రాజకీయాలు ఎలా ఉన్నా 14 ఏండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌కు కీడు జరగాలని ఏ తెలంగాణవాది కోరుకోడు. బీఆర్ఎస్ పార్టీపై కేసీఆర్‌పై తీవ్ర అసహనంతోనే రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నా. కేసీఆర్ గురించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను పార్టీలకతీతంగా తెలంగాణ ప్రజలు ఖండించాల్సిందే.

– లక్ష్మణ్‌రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా

వ్యక్తిగత విమర్శలు సరికాదు..

రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు సరికాదు. ప్రస్తుత రాజకీయ నాయకులు విమర్శలు చూస్తే సామాన్య ప్రజలకే రాజకీయ నాయకులంటే విరక్తి కలుగుతున్నది. రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి పదేండ్ల పాటు ముఖ్యమంత్రి బాధ్యతల్లో ఉన్న కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సామాన్యులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఉండాలి తప్పా పాలన అంతా ప్రతిపక్ష పార్టీలపై విమర్శల కోసం ముందుకు సాగడం సబబుకాదు. ఇప్పటికే 15నెలల పాలనలో ప్రభుత్వం సామాన్యులకు చేసింది శూన్యం. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదప్రజల గూడు చెదరగొట్టి రోడ్డున పడేసిన ప్రభుత్వం వారికి ఆదుకోవడంలో విఫలమైంది. – దాసరి ఎగొండ స్వామి, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, గజ్వేల్ (సిద్దిపేట జిల్లా)

సీఎంకు సోయి లేదు..

సీఎం రేవంత్‌కు తెలంగాణ సోయి లేదు. ఆయన ఏనాడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై సీఎం మాట్లాడిన తీరు ఏమాత్రం బాగాలేదు. ఆయన మాటలు తెలంగాణను అవమానించినట్లుగా ఉన్నాయి. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి కేసీఆర్ తెలంగాణను సాధించారు. అలాంటి గొప్ప నేత కీడును కోరడం రేవంత్‌కు తగదు. ఆంధ్రోళ్ల తొత్తు రేవంత్‌కి కనీసం గౌరవ మర్యాదలు తెలియవు.

–మాలోతు బీలునాయక్, తెలంగాణ ఉద్యమకారుడు, ధర్మారం(అక్కన్నపేట)

విమర్శలకు హద్దు ఉండాలి

సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. మా న్యాయవాద బృందం తరపున ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక ఉద్యమకారుడిగా, తెలంగాణ రాష్ట్రం సాధించిన నేతపై, పదేండ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్‌ను ఉద్దేశించి 'స్ట్రేచర్‌మీదకు పంపింద్రు, ఇట్లే చేస్తే మార్చురీకి పోతారని' సీఎం వ్యాఖ్యానించడం సబబు కాదు. ఈ వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలి. ఒక మాజీ ముఖ్యమంత్రిని గౌరవించే సంస్కారం ఇదేనా.? రాజకీయం చేయాలి కానీ ఇంత దిగజారి చేయవద్దు. విమర్శలకు కూడా హద్దు ఉండాలి. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. హుందాతనంతో కూడిన మాటలు, బాధ్యతతో కూడిన సంభాషణ ముఖ్యమంత్రి గౌరవాన్ని పెంచుతాయని గుర్తించాలి. – దయాకర్‌రెడ్డి, న్యాయవాది, భానూర్ (సంగారెడ్డి జిల్లా)

విమర్శించడమే పనిగా పెట్టుకున్న సీఎం..

సీఎం రేవంత్‌రెడ్డి హుందాగా మాట్లాడాలి. ఆయన నోటినుంచి ఎప్పుడూ పరుష పదజాలం వస్తున్నది. సీఎం అంటే గొప్ప పదవి. సీఎం పదవిలో ఉన్నవారు ఎవరైనా అందరికీ ఆదర్శంగా నిలవాలి. కానీ, రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో ఆయన ప్రజల్లో నవ్వుల పాలవుతున్నారు. పథకాలు సరిగ్గా అమలు కాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి సీఎం మాటలతో కాలం గడుపుతున్నారు. ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.

– మల్లారెడ్డి, రైతు సంఘం నాయకుడు, కోహీర్ మండలం(సంగారెడ్డి జిల్లా)

ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐతో బోధన

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 13 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నూతన విద్యావిధానంలో భాగంగా ఏఎక్స్ఎల్, ఈకే స్టెప్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన 6 జిల్లాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన ప్రారంభించిందని, మెరుగైన ఫలితాలు వచ్చినందున ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో ఏఐ ద్వారా బోధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, క్వాలిటీ అధికారులుతో వారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రతి జిల్లా నుంచి ఒక క్వాలిటీ కంట్రోల్ అధికారి, మండల విద్యాధికారి, పాఠశాల సముదాయ హెచ్ఎంలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడికి ప్రతి జిల్లా నుంచి నలుగురికి రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కృతిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5వ తరగతుల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.వీసీలో కలెక్టర్ రాహుల్‌రాజ్, డీఈవో రాధాకిషన్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

యోగితారాణాతో వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లిలో ఎండిన సొర పంట చూపుతున్న రైతు ఆంజనేయులు

విద్యుత్ అధికారుల తీరుతో రైతుకు తీవ్ర నష్టం

గుమ్మడిదల, మార్చి 13: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లికి చెందిన రైతు కుమ్మరి ఆంజనేయులు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు పండించుకోవడానికి తొమ్మిది నెలల క్రితం బోరుబావిని తవ్వించారు. నీరు రావడంతో ఎనిమిది నెలల క్రితం బోరుమోటరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని రూ.5725 విద్యుత్‌శాఖకు డీడీ కట్టారు. విద్యుత్ అధికారులు అప్పటి నుంచి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వడంతో తన భూమిలో సొర, బీర, కొత్తిమీర, కీరా వంటి పంటలు సాగుచేశాడు. వేసవి కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై అధికంగా లోడ్ పడిందని 25 రోజుల క్రితం రైతు ఆంజనేయులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ను తొలిగించారు. దీంతో నీరందక పంటలు ఎండిపోయి సుమారు రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు అదనంగా మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఎనిమిది నెలలుగా కాలయాపన చేశారని, తీరా ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ పడిందని తన విద్యుత్ కనెక్షన్‌ను తొలిగించి తీవ్రంగా నష్టపోయేలా చేశారని రైతు ఆంజనేయులు వాపోయాడు. దీనిపై సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్చిన కనెక్షన్‌ను తిరిగి ఇచ్చారు. అయినప్పటికీ 25 రోజుల క్రితం తొలిగించిన విద్యుత్ కనెక్షన్ కారణంగా తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు ఆంజనేయులు తెలిపారు. కాగా, రైతు ఆంజనేయులు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుతో విద్యుత్‌శాఖ అధికారులు ఆగమేఘాల మీద నల్లవల్లి రైతుల కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

ఐఐటీహెచ్‌కు గ్లోబల్ గుర్తింపు

- క్యూఎస్ ర్యాంకింగ్‌లో ఆరు విభాగాల్లో గుర్తింపు
- ప్రపంచ విద్యా విభాగంలో 501, 510 శ్రేణిలో ర్యాంకు

సంగారెడ్డి/కంది, మార్చి 13(నమస్తే తెలంగాణ): క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2025లో ఐఐటీ హైదరాబాద్ ఆరు విభాగాల్లో గ్లోబల్ గుర్తింపు సాధించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) ఆరు విభాగాల్లో ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల జాబితాలో స్థానం పొందింది. ఇందులో మూడు విభాగాలు మొదటగా ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా విభాగంలో మొదటి సారిగా 501–510 శ్రేణిలో ర్యాంకు పొందింది. ప్రపంచ, ఆసియా ర్యాంగింగ్స్‌లో మెరుగుదల సాధించింది. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2025 తాజా జాబితా విడుదలలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీ హెచ్) ఆరు విభాగాల్లో ప్రపంచ స్తాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్రతిష్టాత్మక ర్యాంకింగ్ ఐఐటీహెచ్ విశిష్ట విద్యా ప్రమాణాలు, పరిశోధన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 100 ప్రదేశాలలోని 1700 సంస్థల 18300లకు పైగా విద్యా కార్యక్రమాలను మదింపు చేయడం ద్వారా ఈ ర్యాకింగ్స్ రూపొందించబడ్డాయి. హైదరాబాద్ ఐఐటీహెచ్‌కు ఇది ఒక కీలకమైన విజయంగా నిలిచింది. ప్రపంచ స్థాయి విద్యా విభాగమైన ఇంజినీరింగ్, టెక్నాలజీలో మొదటి సారిగా 501–510 శ్రేణిలో స్థానం సంపాదించుకున్నది. జూన్ 2024లో విడుదలైన క్యూఎస్ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం ఐఐటీహెచ్ దేశంలోని టాప్ పది సాంకేతిక విద్యాసంస్థల్లో తన స్థానాన్ని కొనసాగించడమే కాకుండా ర